# CLCI BIBLE COLLEGE

Christianpet - NIDUBROLU

## అతనేషియన్ విశ్వాస ప్రమాణము (The Athanasian Creed)

### మొదటి అంశము: విశ్వాసము

1. అన్నిటికి మించి రక్షింపబడలెనని కోరుకొనువాడు నిజక్రైస్తవ విశ్వాసమును కలిగియుండవలెను.

2. ఎవరైతే ఈ విశ్వాసమును పరిశుద్ధముగా అన్ని విషయములలో ఉంచుకొనడో అట్టివాడు నిశ్చయముగా నశించిపోవును.

### రెండవ అంశము: త్రిత్వము

3. నిజ క్రైస్తవ విశ్వాసమేదనగా యేకదేవునిని ముగ్గురు వ్యక్తులలోను, ముగ్గురు వ్యక్తులు ఏక దేవునిలోను ఉన్నారని మనము ఆరాధించుచు;

4. ఆ వ్యక్తులలో ఒకరిని మరొకరని అపోహపడక దేవునిని విభజింపకయుందుము.

5. ప్రతి వ్యక్తి విషయములో - తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్ముడు - వేరువేరుగా నున్నారు.

6. కానీ ఒకే దైవత్వమును తండ్రి, కుమార, పరిశుద్ధాత్ములు కలిగియున్నారు. మహిమయందు ఏకత్వమును, మహత్యమునందు శాశ్వతముగ కలిసియున్నవారై యున్నారు.

7. తండ్రియేమైయున్నారో కుమారుడు పరిశుద్ధాత్మలు కూడా అదేయై యున్నారు.

8. తండ్రి సృజింపబడనివాడును, కుమారుడు సృజింపబడనివాడును, పరిశుద్ధాత్ముడు సృజింపబడని వాడునుయై ఉన్నారు.

9. తండ్రి అనంతుడు, కుమారుడు అనంతుడు, పరిశుద్ధాత్ముడు అనంతుడుగా ఉన్నారు.

10. తండ్రి నిత్యుడు, కుమారుడు నిత్యుడు, పరిశుద్ధాత్ముడు నిత్యుడుగా ఉన్నారు.

11. అయినను నిత్యత్వమునుండి ఉన్నవారు ముగ్గురుగా నుండక నిత్యత్వమునుండి ఉన్నవారు ఒక్కరైయున్నారు.

12. సృజింపబడనివారును ముగ్గురుగా ఉండక సృజింపబడనివారు ఒక్కరుగా నున్నారు. అనంతమైనవారు ముగ్గురుగా ఉండక అనంతమైనవారు ఒక్కరిగా నున్నారు.

13. అదే రీతిగా తండ్రి సర్వశక్తుడై యున్నాడు, కుమారుడు సర్వశక్తుడైయున్నాడు, పరిశుద్ధాత్ముడు సర్వశక్తుడై యున్నాడు.

14. మరియు సర్వశక్తులైనవారు ముగ్గురుగా కాక ఒక్కరిగా ఉన్నారు.

15. కనుక తండ్రి దేవుడును, కుమారుడు దేవుడును, పరిశుద్ధాత్ముడు దేవుడునై యున్నారు.

16. కాని వారు ముగ్గురు దేవుళ్ళుగా కాక ఏక దేవుడుగా ఉన్నారు.

17. అదేవిధముగా తండ్రి ప్రభువుగాను, కుమారుడు ప్రభువుగాను, పరిశుద్ధాత్ముడు ప్రభువుగాను ఉన్నారు.

18. కాని వారు ముగ్గురు ప్రభువులుగా ఉండక ఏక ప్రభువుగా ఉన్నారు.

19. త్రిత్వములోని ప్రతివ్యక్తిని వ్యక్తిగతముగా దేవునిగాను, ప్రభువుగాను ఒప్పుకోవలెనని మనలను క్రైస్తవసత్యము బలవత్తరము చేయుచున్నది. అటులనే నిజక్రైస్తవ్యము ముగ్గురు దేవుళ్ళు ముగ్గురు ప్రభువులని చెప్పుట నిషేధించుచున్నది.

20. తండ్రి ఎవని నుండియైనను చేయబడినవాడునైనను, సృష్టింపబడినవాడునైనను, జన్మించిన వాడునైనను గాక యున్నాడు.

21. కుమారుడు కూడా సృజింపబడినవాడు, చేయబడినవాడు కాక తండ్రినుండి మాత్రమే బయలు వెళ్ళినవాడు.

22. పరిశుద్ధాత్ముడు కూడా సృజింపబడినవాడు, చేయబడినవాడు, జన్మించినవాడు కాక, తండ్రినుండియు కుమారుని నుండియు బయలు వెళ్ళినవాడు.
23. కనుక తండ్రి ఒక్కడైయున్నాడు, ముగ్గురు తండ్రులుకారు. కుమారుడు ఒక్కడైయున్నాడు, ముగ్గురు కుమారులుకారు. పరిశుద్ధాత్ముడు ఒక్కడైయున్నాడు, ముగ్గురు పరిశుద్ధాత్ములు కారు.
24. ఈ త్రిత్వమునందు ఒకరు ముందు మరియొకరు వెనుకగాక, ఒకరు ఎక్కువ మరియొకరు తక్కువగాక ముగ్గురు వ్యక్తులు సమానముగాను, నిత్యత్వమునందు వున్నవారునై యున్నారు.
25. కనుక అన్ని విధములుగా ముందు చెప్పబడినట్లు ముగ్గురు వ్యక్తులు ఏక దేవునిగాను ఏక దేవుని ముగ్గురు వ్యక్తులుగాను ఆరాధించవలెను.

## మూడవ అంశము: క్రీస్తు అవతారము

26. కనుక రక్షింపబడ నుద్దేశించినవారు త్రిత్వమును గూర్చి ఈ నిర్ధారణ కలిగి యుండవలెను.
27. అంతేకాకుండా మన ప్రభువైన యేసు క్రీస్తు శరీరధారియాయెనని నిజముగా నమ్ముట శాశ్వత రక్షణకు అవసరమై యున్నది.
28. దేవుని కుమారుడైన మన ప్రభువైన యేసుక్రీస్తు దేవుడును, మానవుడైయున్నాడని మనము విశ్వసించి ఒప్పుకొనుచున్నాము, ఇదే నిజమైన విశ్వాసము.
29. ఆయన దేవుడైయుండి తండ్రి స్వభావమునుండి అనాదిగా పుట్టినవాడుగాను, కాలము పరిపూర్ణమైనప్పుడు తన తల్లి స్వభావము నుండి మానవునిగాను పుట్టి;
30. సంపూర్ణమైన దేవునిగాను, సంపూర్ణమైన మానవునిగాను, సంయుక్తమైన ఆత్మయును శరీరమును కలిగి;
31. దైవత్వమునందు తండ్రితో సమానునిగాను మానవత్వములో (ఉన్నాడు గనుక) తండ్రికన్న తక్కువగాను ఉండి,
32. ఆయన ఇరువురు వ్యక్తులుగా దేవునిగా మానవునిగా ఉండక, క్రీస్తులో ఏక వ్యక్తిగానుండి;
33. దైవత్వమును శరీరమునకు మార్చువానిగా ఉండక మానవత్వమును దైవత్వములోనికి తీసుకొనిపోవువానిగా ఉన్నాడు.
34. నిశ్చయముగా దైవ మానవ స్వభావములను సమ్మిళితము చేయక;
35. సంయుక్తికమైన ఆత్మ శరీరము ఒక మానవునియందు ఎలాగు వుండునో అదేవిధతముగా ఒక్క క్రీస్తునందు దేవునిగాను మానవునిగాను ఏకత్వమును కలిగి యున్నాడు.
36. మన రక్షణకొరకు ఆయన శ్రమపడి మృతులలోకములోనికి దిగి చనిపోయినవారిలోనుండి మూడవదినమున తిరిగిలేచి;
37. పరలోకమునకెక్కి, సర్వశక్తుడైన తండ్రి కుడిచేతివైపున కూర్చుండి యున్నాడనియు సజీవులకును మృతులకును తీర్పు చేయుటకు అక్కడనుండి వచ్చుననియు;
38. ఆయన రాక సమయమున తమతమ కార్యములకు జవాబు ఇచ్చుటకు మృతులైన సమస్త ప్రజలు తమతమ శరీరములతో లేపబడుదురనియు నమ్ముచున్నాము.
39. మంచిచేసినవారు నిత్యజీవములో ప్రవేశించుదురు, దుష్టత్వము చేసినవారు నిత్యనాశనములోనికి వెళ్ళెదరు.
40. ఇదే నిజ క్రైస్తవ విశ్వాసము; దీనిని ఎవరైతే విశ్వాసముగను ధృడముగాను నమ్మరో వారు రక్షింపబడనేరరు.
“ఆమెన్”